# వీర హనుమాన్ విజయ యాత్ర...



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) దేశవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ యువజన విభాగమైన భజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా యువతలో దేశభక్తి ధర్మ నిష్ఠ పెంచేలా శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర పేరుతో వేలాది నగరాలలో లక్షలాదిమంది బజరంగ్దళ్ కార్యకర్తలు హిందూ బాంధవులు ముందుకు వచ్చి విజయయాత్రలు నిర్వహించడం జరుగుతుంది ఇందులో భాగంగా కోరుట్ల పట్టణంలో తేదీ 20 4 2024 శనివారం విజయ యాత్ర కార్యక్రమం శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది ఇట్టి విజయ యాత్రకు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గురుకుల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్లు భారీ బందోబస్తు నిర్వహించారు ఇట్టి బందోబస్తులో కథలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక హనుమాన్ దీక్షా స్వాములతో పాటు కథలాపూర్ మేడిపల్లి మండలాల హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు వి హెచ్ పి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ బజరంగ్దళ్ జిల్లా ఉపాధ్యక్షులు రోహిత్ సెక్రటరీ గజం రాజు కోరుట్ల పట్టణ సెక్రటరీ శంకర్ కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అన్నం అనిల్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ కౌన్సిలర్లు పెండం గణేష్ మాడవేణి నరేష్ నాయకులు జగన్ విజయ్ చిరుమల్ల ధనుంజయ్ తిరుమల వాసు కస్తూరి లక్ష్మీనారాయణ రాచమడుగు వెంకటేశ్వర్ రావు రాజమడుగు శ్రీనివాస్ రావు వెంకటేష్ పట్టణ ప్రముఖులు హనుమాన్ దీక్ష స్వాములు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో చేరిన రేణుక వెంకన్న, వీరమల్ల లోకేష్





మర్రిగూడ, ఏప్రిల్ 20, (వుదయం ప్రతినిధి): మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన భారాస నాయకులు రేణుక వెంకన్న, మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన వీరమల్ల లోకేష్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. లెంకలపల్లి మర్రిగూడ గ్రామాలకు చెందిన సుమారు వందమంది బీఆర్ఎస్ నాయకులు హస్తం గూటికి చేరినట్లు వారు తెలిపారు.

# వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బి ఆర్ ఎస్ నియోజకవర్గస్థాయి సన్నాహ సమావేశం.





పరకాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పరకాల నియోజకవర్గ కేంద్రంలోని లలిత కన్వెన్షన్ హాల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి ఉప సభాపతి బండా ప్రకాష్,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య,పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి,తాటికొండ రాజయ్య,రాష్ట్ర నాయకులు లింగంపల్లి కిషన్ రావు,ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డా. మారెపల్లి సుధీర్ కుమార్ గెలుపుకోసం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశంలో పరకాల మున్సిపాలిటీ,పరకాల, నడికుడ,ఆత్మకూరు, దామెర, గీసుగొండ,సంగెం, జి డబ్ల్యు ఎం సి పరిధిలోని ఎంపీపీలు,జెడ్పీటీసీలు,ఎంపిటిసిలు, కౌన్సిలర్లు,కార్పొరేటర్లు,మాజీ సర్పంచులు,సొసైటీ చైర్మన్లు,సమన్వయ కమిటీ సభ్యులు,మండల మరియు డివిజన్ అధ్యక్షులు,కార్యదర్శులు,అనుబంధ కమిటీల సభ్యులు,యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల పంచాలి



కల్వకుర్తి ఏప్రిల్ 20 (వు ద యం ప్రతినిధి) నాగర్ కర్నూల్ పార్లమెంటరీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోసం 20 రోజులపాటు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని నేతలు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవులు పిలుపునిచ్చారు ఆదివారం ఆమనగల్ పట్టణంలో లక్ష్మీ గార్డెన్ లో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మండల జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఆమనగల్ కడ్తాల్ పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, పత్యా నాయక్ , జడ్పిటిసి విస్తారెడ్డి, అభిలాష్ రావు, భాస్కర్ రావు, దశరథ్ నాయక్ తోపాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా వాసి విద్యావేత్త మాజీ ఐపిఎస్ అధికారి వేలమంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపిస్తే పార్లమెంటులో ఆయన గళం విప్పి ఈ ప్రాంతానికి అభివృద్ధికి తోడ్పడునందిస్తాడని పేర్కొన్నారు వెల్దండ మండల నాయకులు భాస్కర్ రావు, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, మధుసూదన్ రెడ్డి ప్రసాదు ఆనంద్, రాజు, శ్రీనివాస్ ఒక పాటు పలువురు పాల్గొన్నారు

# మండలంలో పర్యటించిన మంత్రి సీతక్క







ఖానాపూర్,ఏప్రిల్ 20(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా మండల పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్కకు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి సీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తో కలిసి శనివారం రోజున మండలంలోని రాంపూర్,తిమ్మాపూర్, తపాలాపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటించిన వారు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణక్కకు ఒక అవకాశం ఇవ్వాలని,ఉమ్మడి జిల్లాలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి సుగుణక్క ఎంపీ ఎన్నికల బరిలో నిలిచారన్నారు. ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి సీతక్క మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ పనులను సద్విని చేసుకోవాలని తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్,మేకల మాణిక్యం, ఎంపిటిసి మమత కరుణాకర్,మండల బీసీ సెల్ అధ్యక్షులు బీనవేని రాజన్న యాదవ్,పసివుల్లా ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,సుభాష్ రెడ్డి,మిక్కిలినేని రాజశేఖర్,సయ్యద్ ఇసాక్,మల్క లక్ష్మణ్,ఆరే శిరీష్,మామిడిపల్లి ఇందయ్య,నాయకులు రజాక్,రియాజ్,గంగన్న,ముత్యం సతీష్,అజాహార్, ముజ్జు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు.



కాగజ్ నగర్,ఏప్రిల్20,(వుదయం ప్రతినిధి): సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని బెజ్జూరు మండల బిజెపి నాయకులు అన్నారు. శనివారం రోజున మండలంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సిర్పూర్ నియోజకవర్గం లో ఇటీవల టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అనుచరులు చేస్తున్న అవినీతి అక్రమాలను బహిరంగ లేఖ ద్వారా మంత్రి సీతక్కకు వివరించడం జరిగిందని తెలిపారు . దీంతో బెజ్జూరు మండల కాంగ్రెస్ నాయకులు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వారీష్ బాబు కుటుంబీకులపై నిరాధారమైన ఆరోపణలు చేశారన్నారు. బెజ్జూరు మండల కాంగ్రెస్ నాయకులు గత ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి అక్రమాలను భూదందాలను దోపిడీ చేసిన అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకు పార్టీ మారారని అంతమాత్రాన ప్రజలు వారిని నమ్మే పరిస్థితులు లేవన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కుటుంబం చేసిన సేవలను గుర్తించి సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు ఉన్నత విద్యావంతుడు వైద్యుడు అయినందునే తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించడం జరిగిందన్నారు. సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉన్నారని, దీన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. అవినీతి రహిత పాలన ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని, దీన్ని ప్రజలు గ్రహిస్తున్నారని రానున్న రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయమైందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమన్నారు. బెజ్జూర్ మండలం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే హరీష్ బాబు పైన బిజెపి కార్యకర్తల పైన అనుచిత వ్యాఖ్యలు నిరాధారమైన ఆరోపణలు చేసినట్లయితే తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి బిక్షపతి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, జాడి దిగంబర్, తాళ్ల రామయ్య, వసిఉల్లాఖాన్, రాకేష్ ,కోల కిష్టయ్య ,బుజాది మల్లేష్, కిషన్ గోపాల్, కృష్ణ నెల్లి మహేష్ ,అన్నారం తిరుపతి, బెడికల్ జనార్ధన్, అల్లూరి రామయ్య ,సామల తిరుపతి తదితరులున్నారు.

# నేడు వాసవి నిత్యాన్నదాన సత్రం వృద్ధాశ్రమం ట్రస్ట్ ను ప్రారంభం



యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 20 యాదాద్రి యాదగిరిగుట్ట సమీపంలోని సురేంద్రపురి వద్ద నిర్మించిన వాసవి నిత్యాన్నదాన సత్రం వృద్ధాశ్రమం ట్రస్టు రేపు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిజి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు వాసవి నిత్యాన్నదాన సత్రం వృద్ధాశ్రమం ట్రస్టు గౌరవాధ్యక్షురాలు కుందా ప్రతిభ వ్యవస్థాపకఅధ్యక్షులు అయితారాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ కోశాధికారి లీల విజయకుమార్ కార్యనిర్వాహణ కార్యదర్శి కత్తూరి కృష్ణ , భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సింగిరికొండ నరసింహులు తెలిపారు. ఏప్రిల్ 21వ ఆదివారం నాడు సాయంత్రం 6 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం తో పాటు శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భాగ్యనగరానికి అతి సమీపంలో ఉన్న యాదాద్రి లో నిర్మాణం పూర్తి చేసుకున్న దాన సత్రము మరియు వృద్ధాశ్రమం అటు భాగ్యనగరానికి ఇటు వరంగల్ పట్టణానికి మధ్యలో ఉన్న వృద్ధులకు అందుబాటులో ఉంటుందని దినదిన ప్రవర్తమానమై వెలుగుతున్న యాదాద్రి కి విచ్చేసే భక్తులకు వాసవి మాత భక్తులకు ఈ సత్రం ఎంతో అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు. స్థలదాతలు, సురేంద్రపురి సృష్టికర్త స్వర్గీయ కుందా సత్యనారాయణ గారిని ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వ్యవస్థాపకఅధ్యక్షులు అయితారాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ కోశాధికారి లీల విజయకుమార్ కార్యనిర్వాహణ కార్యదర్శి కత్తూరి కృష్ణ , భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సింగిరికొండ నరసింహులు ప్రకటించారు.

# అధికారులపై ఎన్నికల సంఘం కొరడా...

మర్రిగూడ, ఏప్రిల్ 20, (వుదయం ప్రతినిధి): మర్రిగూడ మండలంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు గాను పలువురు అధికారులకు ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు పరిశీలిస్తే శనివారం మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రం వద్ద ఎన్నికల కోడ్ అతిక్రమించినందుకు గాను వ్యవసాయ అధికారి విజయకుమార్, ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి కొంగల భారతమ్మ కు ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంబంధిత ఘటనపై పూర్తి వివరాలను తెలియజేయాల్సిందిగా ఆదేశించింది. విజయ్ ను నాంపల్లి మండలానికి బదిలీపై పంపినట్లు మునుగోడు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్య తెలిపారు. భారతమ్మను ధాన్యం కొనుగోలు విధుల నుండి తప్పించి ఆ బాధ్యతలను కిషన్ నాయక్ తో భర్తీ చేసినట్లు డీసీఎం శ్రావణ్ తెలిపారు.

# కాంగ్రెస్ నామినేషన్ కు బయలుదేరిన కార్యకర్తలు



కుకునూర్ పల్లి 20ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):ఈ రోజు మన కాంగ్రెస్ %పీ% అభ్యర్థి నిలము మధు అన్నగారి నామనేషన్ వేస్తున్న సందర్బంగా కుకునూరపల్లి మండల అధ్యక్షులు వీరపాక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కుకునూర్ పల్లి మండలం కార్యకర్తలు, నాయకులు కలిసి తుంకుంట నర్సారెడ్డి గారి తో మెదక్ కలెక్రేట్ కు బయలుదేరారు

# కుకునూరు పల్లి మండలం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా సంపత్



కుకునూర్ పల్లి 20ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):కుకునూరుపల్లి మండల బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడిగా కుకునూరు పల్లికి చెందిన గౌటీ సంపత్ ను నియమించారు శనివారం గజ్వేల్ లో జరిగిన కార్యక్రమంలో ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి లతో కలిసి జిల్లా బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు నాగ రాజు నియామక పత్రాన్ని సంపత్ కు అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు మండల నాయకులు ఉన్నారు.